జయజయ శంకర




హరహర శంకర


సంపుటి : 3 సంచిక : 1 & 2

# శ్రీ కామకోటి వాణి

శ్రీ క్రోధినామ కార్తీక - మార్గశిర మాసం, నవంబర్ - డిసెంబర్ 2024



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము



# 'ప్రతి దేవాలయం ధర్మప్రచార కేంద్రం కావాలి'

ప్రశ్న : నమస్కారాలు స్వామివారు! శ్రీరామచంద్ర ప్రభువు యొక్క రూప విశేషాలను మాకు తెలియ జేయగలరు!

అయోధ్యలో రాములవారు వెలసివున్నారు. ప్రస్తుతం గుడి కూడా నిర్మాణం అయ్యింది. మనదేశంలో దేవాలయాలు ధర్మము, శాస్త్రము, పురాణాలు, సంగీతాది కళలు సంరక్షణ చేసి ప్రచారం చేసే కేంద్రంగా ఉంటాయి. అందుకని గుడి కట్టడంతో మన బాధ్యత పుర్తికాదు. ఆ గుళ్ళలో నిత్య దీపధూప నైవేద్యాలు జరిగి అన్నప్రసాద వితరణ చక్కగా జరగాలి. దానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆదర్శంగా ఉండాలి. హర్ పంచాయత్ మే పండిత్ హోనా! హర్ మందిర్ తిరుపతి హోనా! అలా ఆదర్శంగా ఉండటంతో మనబాధ్యత కూడా పెరుగుతుంది. తిరుపతిలో ఏవిధంగా వేదపారాయణం, గోశాల, నందనవనం, నాదనీరాజనం, భక్తిప్రచారం, అన్నమయ్యకీర్తనల ప్రచారం, శిల్పపాఠశాలలు మొదలైన కార్యక్రమాలు చేస్తున్నారో, అలాంటి ధర్మకార్యక్రమాలు అన్ని గుళ్ళల్లో వాటి స్థాయిని బట్టి జరగాలి అప్పుడు సనాతనధర్మం దేశవ్యాప్తంగా ప్రజలలో మంచి చైతన్యాన్ని వికాసాన్ని తీసుకొస్తుంది. ఆ చైతన్యము, వికాసము కలగడానికి రాములవారి ఆలయం అయోధ్యలో కట్టబడి, నూతనవిగ్రహ ప్రతిష్ఠ జరిగింది. మంత్రజపంతో చేసే ప్రతిష్ఠ ద్వారా ఆ విగ్రహంలోకి శక్తి వస్తుంది. మరి పేరుప్రతిష్టలు కూడా కలగాలి అంటే మనము ధర్మకార్యాలు చేయాలి. 'ధర్మో రక్షతి రక్షితః'.

తిరుమలలో హిందూప్రచార పరిషత్‌వారు 'యజ్ఞాత్ భవతి పర్జన్యః' అని గొల్ల మండపం ముందు వ్రాసి ఉంచారు. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ యజ్ఞాలు, యాగాలు, హోమాలు తప్పక చేయాలి అని బోధించారు. పరోపకారార్థం ఇదం శరీరం. అన్నదానం, చలివేంద్రం, మండపాలు నిర్మించడం ఎవరికి ఏది సాధ్యమైతే అది చేయాలి. పల్లెటూర్లలో రాత్రిపూట ఎవరైనా ఆకలితో వస్తే వారిదగ్గర ఉన్నదాంట్లోనే కొద్దిగా ఆహారము నీరు ఇస్తారు. ఇది మనదేశములోని గొప్ప ఆచారము, సంస్కారం. సేవలు, ధర్మం గురించి ఎవరో విదేశీయులు వచ్చి మనకు చెప్పాల్సిన అవసరం లేదు. తరతరాలుగా ఈ సేవలు స్వాభావికంగా, నిశ్శబ్దంగా మనము చేస్తున్నాము. ఏవిధమైన పటాటోపం లేకుండా మౌనంగా ధర్మాన్ని ఆచరించే దేశం మనది. తపస్సు మనదేశానికి చాలా ముఖ్యము. అధర్మం మాట్లాడకూడదు, వినకూడదు, చూడకూడదు అనే స్వీయనియంత్రణ పాటించి ధర్మాన్ని, శాస్త్రాన్ని, భగవంతుడిని నమ్ముకునే గొప్ప సంస్కృతి మన దేశానిది. రామాయణంలో వేదములో ఉన్న అభిప్రాయాన్ని రాములవారు అనుసరించి చూపించారు. త్యాగం, తపస్సు, సత్యములను వారి సహజమైన స్వభావంగా ఆచరించి, మంచిమనుషుల మనసులలో ప్రవేశింప చేశారు. వారు జన్మించిన ఈ భారతదేశంలో జన్మించడం మన భాగ్యము. ఆయన వనవాస సమయంలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు ప్రాంతాలు సంచరించి రామేశ్వరంలో రామేశ్వరుడిని ప్రతిష్ఠించారు. భార్యాభర్తల మధ్య ఏవిధమైన అవగాహనలోపం లేకుండా ఆయన ఒంటరిగా ఉన్నప్పుడు ఏమేమి చూశారో వాటిని పుష్పకవిమానం నుండీ చూపిస్తూ, అక్కడే శివుడు తనను అనుగ్రహించి, ఆశీర్వదించారని సీతాదేవికి చెప్తారు.

పరమపవిత్రమైన అయోధ్యలో యజ్ఞము, దానము, తపస్సు, అనుష్ఠానం చేయడానికి మన భక్తులు సంకల్పించారు. కంచిపీఠం






ఆశీర్వచనంతో అక్టోబర్ 27వ తేదీ నుండి నవంబర్ 17 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ మీదుగా అయోధ్య వరకూ1800 కి॥మీ॥ రామయంత్ర రథయాత్ర జరిగింది. అక్కడ గొప్ప చండీయాగం నిర్వహించి జనవరి ఒకటిన పూర్ణాహుతి చేస్తారు. అంటే 45రోజుల మండలదీక్ష. ఈ మహా యాగాన్ని కల్పవాసం అంటారు. ఈ భూమండ లానికి నాయకుడైన రాములవారి అనుగ్రహం పొందేవిధంగా మండలకాలం చండీయాగం జరుగుతుంది. సాధారణంగా నవచండి, శతచండి, సహస్రచండి, ఆయుతచండి జరుగుతాయి. ఇక్కడ లక్షచండి జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ నుండి కూడా ఈ యాగానికి ఏర్పాట్లు చేయడం ఇక్కడి ప్రజలకు గౌరవమైన విషయం. ఈ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన తిరుపతి నుండి రామచంద్ర రథయాత్ర మొదలయ్యింది. వెంకటేశ్వరస్వామి యొక్క గర్భగుడిలో రాములవారి పంచధాతు ఉత్సవమూర్తులు ఉన్నాయి. ఇలా గర్భగుడిలో స్వామివారి సన్నిధిలో రాములవారు ఉండటం విశేషం. ఇక్కడ ప్రతి పునర్వసు నక్షత్రం రోజున మాడవీధి ప్రదక్షిణ చేయడం ఇప్పటికీ జరుగు తుంది. తిరుపతిలో రాములవారి గుడి ఉంది. అటువంటి ఈ పుణ్యక్షేత్రం నుండి ఈ కార్యక్రమం మొదలుపెట్టి శ్రీరామయంత్రము – మహాతంత్ర – మహాయంత్ర – మహామంత్ర అని లలితా సహస్రనామాల్లో చదువుకున్నట్లు చాలా మహత్తరమైన మహాయంత్రం.

శిష్టరక్షణ కోసం హనుమంతుడు ఉద్భవిం చాడు. ఆంజనేయస్వామి అనుగ్రహంతో రాములవారి సేవలో ప్రజలందరూ తరించాలి. సీతారాముల, ఆంజనేయస్వామి వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల అనుగ్రహం అందరూ పొందాలి. మనదేశంలో ఆలయాలు ఇంకా భవ్యంగా దివ్యంగా ఉండాలని, ప్రజలందరూ తిరుపతిని ఒక ధార్మిక ప్రేరణగా, స్ఫూర్తిగా

తీసుకొని మంచి వికాసం పొందాలని కలియుగ దైవమైన శ్రీవెంకటేశ్వరస్వామిని మొక్కు కుంటున్నాము.

విద్యా, వైద్యాలయాలతో తిరుపతి గొప్ప నగరంగా, ప్రజలందరికీ మంచిసేవా కార్యక్రమాలు అందించే క్షేత్రంగా విస్తృతమవుతున్నది. ఇది సంతోషకరమైన పరిణామము. ఇక్కడ మన కంచిపీఠం హాస్పటల్ ఉంది. ఈ రోజు ఆయుర్వేద ప్రచార సమితి–ఆంధ్రప్రదేశ్ అని ప్రారంభించాము. ప్రజలలో మూలికలు–వాటి ప్రయోజనాలు, ఫలితాలపై అవగాహన, ఆదరణ పెరగడానికి, తగిన ప్రచారం జరగడానికి కంచిమఠం వైద్యాలయంలో ఈ ఆయుర్వేదప్రచారసమితి ఏర్పాటు చేశారు. కొత్తవిషయాలు, సైన్స్ కేవలం అమెరికా, ఆఫ్రికా వంటి విదేశాల నుండి నేర్చుకోవాలి అని చాలామంది అభిప్రాయం. కాని మన పాతవిషయాలు ఏమున్నాయో తెలుసుకోవడానికి, వాటి పరమార్థం గ్రహించడానికి, భారతీయ విజ్ఞానంలో ఉన్న సైన్స్, ఆయుర్వేదం, జ్యోతిష్యం, సంగీతం తెలుసుకోవాలని ఈ శాఖ ప్రారంభించడం జరిగింది.

శ్రీవిద్యా అనే గ్రంథంలో లలితోపాఖ్యానంలో రామాయణ ప్రసక్తి ఉంది. కామాక్షి అమ్మవారి ఆలయంలో గాయత్రిమండపంలో సంతానస్తంభం ఉంది. ఇంకా వసంతమండపం, రంగనాయక మండపం ఉన్నాయి. వాటిలో క్షీరాబ్ధిశయనుడిగా మహావిష్ణువు, దేవతల శిల్పాలు, అలాగే అమ్మవారిని కౌసల్యా, సుమిత్ర, కైకేయి దశరథమహారాజుతో కలసి సంతానం కోసం వేడుకోవడం, ఆ పిదప మహారాణులు గర్భం దాల్చడం, రాములవారు ఒకే బాణంతో ఏడుచెట్లను కూల్చడం, రావణసభలో ఆంజనేయస్వామి తోకని ఆసనంగా చేసుకుని కూర్చోవడం మొదలయినవి శిల్పాలరూపంలో



ఉన్నాయి. అంటే రామాయణ చరిత్ర కామాక్షి అమ్మవారి గుడిలో ఉంది. అమ్మవారు తన అంశతో శక్తిమంతులు, భక్తిమంతులు అయిన నలుగురు పుత్రులు కలుగుతారని దశరథ మహారాజుని ఆశీర్వదించారు. నలుగురుపుత్రులు కలగడంతో రామావతారం మొదలైంది.

ఈరోజు ఆశ్వీజమాస పుబ్బా నక్షత్రము. దేవతలకు అసురులకు యుద్ధం జరిగినప్పుడు కామాక్షి అమ్మవారు దేవతలకు ఆశీర్వచనం ఇచ్చి వారి శక్తినంతా తనలోనికి తీసుకుని వారిని, జీవరాశులను నిర్వీర్యం చేసింది. అప్పుడు దేవతలు అహంకారాన్ని వదిలి అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి గుర్భగుడిలో ఒక బిలం ఉంది. ప్రతి సంవత్సరం ఒకమారు ఆ బిలానికి పాలాభిషేకం జరుగుతుంది. మనము అమ్మవారిని చతుర్భుజిగా ఎలా దర్శనం చేసుకుంటున్నామో అలా అమ్మవారి స్వరూపం ప్రకటితమైనది ఈరోజే. కంచిలో ఉండే గొప్ప ప్రాచీనయంత్రములో రామనామమంత్రము, నారసింహ మంత్రము, ఆంజనేయమంత్రము నిక్షిప్తమై ఉన్నాయి. దుష్టశిక్షణము, శిష్టపరిపాలన చేస్తూ 'ఆ బ్రహ్మ-కల్పపర్యంతం' లోకము ఉన్నంత కాలము మంచి జరగాలని అలాంటి మహిమాన్వితమైన యంత్రమును మళ్ళీ తయారు చేయించాము. అన్నవరంలో త్రిపాదవిభూతియంత్రం ఉన్నది. అలాగే సౌందర్యలహరి వంద శ్లోకాలకు వంద యంత్రాలు ఉన్నాయి. (వాటికి యంత్రపూజ కాకినాడలో, విశాఖపట్టణంలో చేయించాము. శంకరాచార్యులవారు ఈ యంత్రపూజ విధానాన్ని లోకప్రసిద్ధి చేశారు.)

దంపతుల ఐకమత్యము, సంతానము, ఐశ్వర్యము, ఆరోగ్యము మొదలైన భక్తుల కోరికలు నెరవేరడానికి సౌందర్యలహరి వంద యంత్రముల పూజ ఎంతో ఫలదాయకమైనది. కంచిలో అమ్మవారి సన్నిధిలో శంకరాచార్యులవారే స్వయంగా శ్రీచక్రాన్ని స్థాపించారు. ఓడ్యాణపీఠనిలయ – ఓడ్యాణం అంటే నాభి. సంస్కృతంలో కాంచి అంటారు. అలాంటి శక్తిపీఠంలో మహాశక్తిమంతులైన రాములవారు రావడానికి సంకల్పం జరిగింది.

2023 సంవత్సరంలో నవరాత్రులు అయోధ్యలో జరుగుతున్నప్పుడు రాములవారి విగ్రహం తయారు చేస్తున్నారు. ఆ సమయంలో మేము సందర్శించుకుని బయటకు వస్తున్నప్పుడు ఎవరో ఒక తల్లి పసిపిల్లవాణ్ణి భుజం మీద వేసుకుని చీకట్లో వెళుతోంది. ఆ సమయం మనుషులు ఎవరూ అక్కడికి వచ్చేది కాదు. అది అమ్మవారి అనుగ్రహం. శుభసూచకం. ఆ విగ్రహమే ఇప్పుడు మూలస్థానంలో బాలరాముడిగా ప్రతిష్ఠ జరిగింది. రాములవారు గుడిలో వెలిశారు.

జయజయ శంకర హరహర శంకర



# శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి విజయయాత్ర విశేషాలు





**2024, నవంబర్ 7వ తేదీ** శ్రీ విజయేంద్రసరస్వతీ స్వామివారు కర్ణాటకలోని హసన్ చేరుకున్నారు. పూజ్యశ్రీ స్వామివారికి హసన్ నగర మేయర్, వేదపండితులు, బ్రాహ్మణసభ సభ్యులు, నగర ప్రముఖులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అక్కడి కళాశాల ఆడిటోరియంలో స్వామివారికి స్వాగతసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి స్వామివారు అనుగ్రహభాషణం చేసి ఆశీర్వదించారు.





**నవంబర్ 7వ తేదీ** ఉదయం అరిశినకుంటెలోని శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని శ్రీ స్వామివారు సందర్శించి, విశేష పూజలు నిర్వహించి, అక్కడి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేసి ఆశీర్వదించారు.







**నవంబర్ 9వ తేదీ** పూజ్య శ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వామివారు కర్ణాటకలోని ధర్మస్థల చేరుకున్నారు. స్వామివారికి ధర్మాధికారి డాక్టర్ వీరేంద్రహెగ్డే నేతృత్వంలో సాంప్రదాయకమైన ఘనస్వాగతం లభించింది. స్వామివారి స్వాగత శోభాయత్రలో ఏనుగులను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. భవ్యమైన శోభాయాత్ర జరిగిన అనంతరం స్వాగతసభలో అసంఖ్యాకంగా వచ్చిన భక్తులను ఆశీర్వదిస్తూ స్వామివారు అనుగ్రహభాషణం చేశారు.





**నవంబర్ 10వ తేదీ** పూజ్యశ్రీ స్వామివారు ధర్మస్థలలోని అమృతవాణిమహల్‌ను సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన భక్తిరస ప్రధానమైన సాంప్రదాయ నృత్యనాటక యక్షగాన ప్రదర్శనను తిలకించారు.







నవంబర్ 10వ తేదీ పూజ్యశ్రీ స్వామివారు ధర్మస్థలలోని మంజూషా మ్యూజియంను సందర్శించారు. ఈ మ్యూజియంలో పూర్వకాలపు పనిముట్లు, శిలాజ వస్తువులు, రాతి, కాంస్య విగ్రహాలు, తాళపత్రాల మాన్యుస్క్రిప్ట్‌లు, రాగి పలకలు, నాణేలు, పురాతన చిత్రాలు, కలపపైన చెక్కే నగిషీ కళాఖండాలు, కెమెరాలు, గడియారాలు, వంట పాత్రలు, సంగీత వాయిద్యాలు, ఫోటో సేకరణ మొదలైన అనేక ప్రాచీన వస్తుసంపదను ఆసక్తిగా తిలకించారు. ధర్మస్థల ధర్మాధికారి శ్రీశ్రీ వీరేంద్రగారు స్వామివారికి ఈ సేకరణను దగ్గరుండి వివరిస్తూ చూపించారు.





నవంబర్ 11వ తేదీ శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు, జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు ధర్మస్థలలోని శ్రీమంజునాథస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక హారతి నిర్వహించారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద శ్రీ వీరేంద్రహెగ్డేగారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారు శ్రీమంజునాథ స్వామి సన్నిధిలో ధ్యానంలో గడిపారు. అనంతరం శ్రీ వీరేంద్రహెగ్డేగారి స్వగృహంలో స్వామివారికి పాదపూజ నిర్వహించారు. స్వామివారు ఆయనకి శాలువా మరియు శేషవస్త్రం ఇచ్చి, ఆశీర్వదించారు.










**నవంబర్ 12వ తేదీ** పూజ్యశ్రీ స్వామివారు కుక్కే సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించారు. వినాయక మందిరం వద్ద నిర్వాహకులు స్వామివారికి ఆలయ ఏనుగు, నాదస్వరం, వేదపారాయణ బృందాలతో ఘనస్వాగతం పలికి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. ఆలయ అర్చకులు స్వామివారికి పూర్ణ కుంభ స్వాగతాన్ని సమర్పించారు. ప్రత్యేక హారతి అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చకులు, అధికారులు స్వామివారికి పాదపూజ నిర్వహించి, ఆశీర్వాదం పొందారు.

అనంతరం స్వామివారు హొసలిగమ్మ గుడిని, సుబ్రహ్మణ్యమఠాన్ని సందర్శించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన స్వాగతసభలో ప్రసంగిస్తూ దేవాలయాలలో భారతీయకళలను మరియు సనాతనధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. భక్తులందరినీ ఆశీర్వదించారు.





నవంబర్ 13వ తేదీ క్షీరాబ్ధిద్వాదశి సందర్భంగా ధర్మస్థలలోని శ్రీమఠశిబిరంలో తులసీనారాయణుల వివాహం, తులసీ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేయించి, స్వామివారు హారతి ఇచ్చారు.






నవంబర్ 13వ తేదీ శ్రీస్వామివారి ఆశీస్సులతో ధర్మస్థలలోని శ్రీమఠశిబిరంలో రుద్రహోమం మరియు నవగ్రహ ఇష్టి నిర్వహించారు.







**నవంబర్ 14వ తేదీ** శ్రీస్వామివారు ధర్మస్థలలోని అమృతవర్షిణి సభాభవనంలోని మొదటి అంతస్తులో అన్నపూర్ణ భోజనశాలను ప్రారంభోత్సవం చేసి అన్నపూర్ణఅమ్మవారికి పుష్పాలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసచ్చిదానంద భారతిస్వామివారు, అధ్యక్షులు వీరేంద్ర హెగ్డేగారు ఇతర ముఖ్య అతిథులు పాల్గొన్నారు.













**నవంబర్ 17 తేదీ** పూజ్యశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు ఎడ్నీర్ మఠంలోని ఏర్పాటుచేసిన గురువందన కార్యక్రమాన్ని సందర్శించి అనుగ్రహభాషణంతో సభను ఆశీర్వదించారు. స్వామివారిని సచ్చిదానందస్వామివారు పూలమాలతో సత్కరించారు.




నవంబర్ 18వ తేదీ శ్రీస్వామివారు సుల్లియాలోని శ్రీ చెన్నకేశవపెరుమాళ్ ఆలయాన్ని సందర్శించి విశేషపూజలు నిర్వహించి అనుగ్రహభాషణతో భక్తులను ఆశీర్వదించారు.




నవంబర్ 18వ తేదీ పూజ్యశ్రీ శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామివారు కాసర్‌గోడు జిల్లా ముల్లేరియాలో శ్రీ కంచికామకోటి దుర్గాపరమేశ్వరి భజన మండపానికి భూమి పూజ, శంకుస్థాపన చేయించి ఆశీర్వదించారు.














శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారు ఉడుపి శ్రీకృష్ణ దేవాలయ దర్శనం చేసుకున్నప్పటి చిత్రాలు







**నవంబర్ 19వ తేదీ** శ్రీ ఉడుపి మఠాధిపతులు స్వామివారిని ఘనంగా స్వాగతించి, సత్కరించారు. స్వామివారు గీతోత్సవములో పాల్గొని కోటి గీతా లేఖన యజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గీతా పారాయణం తిలకించి అందరినీ అనుగ్రహ భాషణంతో అనుగ్రహించారు.




నవంబర్ 19వ తేదీ పూజ్యశ్రీ శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామివారు ఉడుపిలోని ఎస్ఎంఎస్‌పి సంస్కృత కళాశాలను సందర్శించి అధ్యాపకులు మరియు విద్యార్థులను ఆశీర్వదించారు.







నవంబర్ 19వ తేదీ

పూజ్యశ్రీ శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామివారు కర్ణాటకలోని మంగుళూరికి దగ్గరలోని కటీల్ దుర్గాపరమేశ్వరి దేవాలయాన్ని దర్శించుకున్నారు.









**నవంబర్ 23వ తేదీ** పూజ్యశ్రీ శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామివారు కర్ణాటకలోని చిక్‌మంగుళూర్ జిల్లాలోని హరిహరపురలోని శ్రీశారదా లక్ష్మీనరసింహ పీఠాన్ని, సందర్శించారు. నరసింహస్వామికి విశేషపూజలు నిర్వహించి, అనుగ్రహభాషణం చేశారు.



నవంబర్ 23వ తేదీ శ్రీస్వామివారు శకటపురంలోని శ్రీవిద్యాపీఠాన్ని కూడా సందర్శించారు. అక్కడ జరుగుతున్న చండీహోమంలో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఠంలో జరుగుతున్న కార్యక్రమాలను తెలుసుకుని, ఆశీర్వదించారు











శ్రీ కంచి కామకోటి పీఠం 68వ శంకరాచార్య – పూజ్యశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామివారి 31వ ఆరాధన మహోత్సవం 27 డిసెంబర్ 2024న కంచి మఠంలోని ఆయన పవిత్ర బృందావనంలో జరిగింది. ఆరాధన ఉత్సవాలు 25 డిసెంబర్ 2024న ప్రారంభమయ్యాయి. వేదపారాయణం, వేద విద్వత్ సదస్సులు, ధార్మిక ప్రసంగాలు, భజనలు, సంగీతాంజలి కార్యక్రమాలు నిర్వహించారు.

ఆరాధన (27 డిసెంబర్ 2024) నాడు ఏకాదశ రుద్ర జపము, లోక క్షేమము కొరకు ప్రత్యేక హోమాలు నిర్వహింపబడ్డాయి. బృందావనం వద్ద వసోర్ధార, పూర్ణాహుతి, మహాభిషేకం నిర్వహించారు. పంచరత్న కృతులను కర్ణాటక సంగీత విద్వాంసులు సమర్పించారు.

పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామివారి సమక్షంలో తీర్థనారాయణ పూజలు నిర్వహించారు. శ్రీకామాక్షి అమ్మవారి దేవస్థానం కాంచీపురం, శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుమల, శ్రీ అఖిలాండేశ్వరి ఆలయం, తిరువానైకోవిల్, శ్రీ నటరాజ స్వామి ఆలయం, చిదంబరం సహా వివిధ ఆలయాల నుండి ప్రసాదాలను అధిష్ఠానం వద్ద అందించారు. ఆరాధన అనంతరం భక్తులకు అక్షత ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.


సాయంత్రం స్వర్ణ రథోత్సవం నిర్వహించారు. శ్రీ యు.రాజేష్ సహచర కళాకారులు మాండొలిన్‌పై సంగీత సమర్పణం చేసారు. కంచి మఠం పాఠశాల విద్యార్థులు భక్తి గీతాలను ఆలపించారు. కాంచీపురం, ఏనాతూర్ వద్ద ఉన్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ విద్యాలయంలో శ్రీమతి విశాఖ హరి గారి సంగీతోపాన్యాసం కూడా నిర్వహింపబడింది.

# శ్రీరామయంత్రము






కాంచీపురంలోని ఉపనిషద్మఠంలో ఉన్న శ్రీరామయంత్రము బహుపురాతనమైనది, మహిమాన్వితమైనది. ఆ యంత్రములో అనేక దేవతా మూర్తుల బీజాక్షరాలు, బీజ మంత్రాలు నిక్షిప్తమై ఉన్నాయి. 300 సంవత్సరముల క్రింద శ్రీత్యాగరాజస్వామివారు కాంచీపురంలోని ఈ యంత్రాన్ని దర్శించి, ఆరాధించారని చరిత్రలో లిఖించబడి ఉంది.







ఈ ప్రాచీన రామ యంత్రాన్ని శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారి ఆదేశానుసారం శ్రీ కంచి మఠం వారు రాగి మరియు బంగారు పూతతో చేయించి అయోధ్య బాలక్ రాముల వారి సన్నిధికి సమర్పించారు.

అయోధ్యలో చాలా రోజులుగా జరుగుతున్న శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహాయాగం పూర్ణాహుతి డిసెంబర్ 12వ తేదీన జరిగింది. ఆ సందర్భంగానే శ్రీ రామ యంత్రాన్ని దేవాలయ అధికారులకు సమర్పించడం జరిగింది.





# మూకపంచశతి ఆర్యాశతకం

- బాలాత్రిపురసుందరి చిర్రావూరి

శ్లో॥ అంకురిత స్తనకోరకమంకాలంకారమేకచూతపతేః ।
ఆలోకేమహి కోమలమాగమసల్లాపసార యాథార్థ్యమ్ ॥ ॥36॥

**తాత్పర్యము:** అంకురించిన స్తనపుమొగ్గలుగలదియు, ఏకామ్రేశ్వరుని అంమునకు అలంకారమైనదియు, కోమలమైనదియు, వేదములయథార్థసారమైన ఒకానొక దానిని చూచెదము గాక.


**బాలమనోజ్ఞా:** జ్ఞానము నకు ప్రారంభదశ భక్తి. భక్తి పరిపక్వమైతే జ్ఞానము. జ్ఞానాదేవ హి కైవల్యమ్. ముక్తి అనే ఫలాన్నిచ్చేవాడు ఏకామ్రేశ్వరుడు. భక్తిజ్ఞానములు రెండూ అవిభాజ్యములైనవి. ఇక్కడ అమ్మవారిని మొగ?లవంటి స్తనములుకలిగినదని అమ్మని వర్ణిస్తున్నారు. అంటే లేత వయస్సు కలిగినదని. "కంఠాధఃకటి పర్యన్తమధ్యకూటస్వరూపిణి" అని లలితా సహస్రనామ స్తోత్రము. మధ్యకూటమంటే కామరాజ కూటము. కామరాజబీజము మన్మథబీజము. మన్మథబీజమైన క్లీంకారముతో అమ్మని ఉపాసిస్తే జ్ఞానమనే మామిడి పండును ఈశ్వరుడు ఇస్తాడట. అది కూడా ఇద్దరినీ అభేదదృష్టితో స్వామి అంకమునందు అమ్మకూర్చున్నట్లుగా భావించాలని చెప్తూ వేదములు చెప్పే తత్త్వము సత్యము ఐన అటువంటి అమ్మను చూచెదము గాక అని మూకకవి వర్ణిస్తున్నారు.

శ్లో పుంజితకరుణముదంచితశింజితమణికాంచి కిమపి కాంచిపురే ।
మంజరితమృదులహాసం పింజరతనురుచి పినాకిమూలధనమ్ ॥ ॥37॥

**తాత్పర్యము:** రాశీభూతమైన దయకలిగిన, పైన కట్టబడిన చక్కటి ధ్వనులు కలిగిన మణులతో కూడిన వడ్డాణము కలిగిన, మృదువైన చిరునవ్వును గుత్తిగా చసుకున్న ఒకానొక శివుని మూలధనము కాంచీపురమునందు ఉన్నది.

**బాలమనోజ్ఞా:** అమ్మలో దయ మొత్తం కూడా సమూహంగా ఉన్నదట. అమ్మవారి నడుమునకు చక్కటి ధ్వనులు చేసే మణమయమైన వడ్డాణము ఉన్నదట. "ఓడ్యాణపీఠనిలయా బిందుమండలవాసినీ" అని లలితా సహస్రనామ స్తోత్రము. ఓడ్యాణమంటే వడ్డాణము. ఓడ్యాణపీఠమంటే కాంచీపీఠం. అమ్మవారి మధ్యప్రదేశం మన్మథబీజము. ఆవిడ చిరునవ్వులనే పూలగుత్తులను విసురుతున్నదట. శరీరపుకాంతి పసుపుపచ్చ ఎరుపుల కలబోత. శివుని మూలధనమైన అమ్మ కాంచీపురంలో ఉన్నది.

# శ్రీ కామకోటివాణి
## ప్రత్యేక సంచిక




వెల - 250 రూపాయలు
(Postage 50 రూపాయలు అదనం)

ప్రత్యేక సంచిక కోసము
సంప్రదించవలసిన వివరాలు:

**శ్రీ కంచి కామకోటి క్యాంపు**

Email ID - srikamakotivaani@gmail.com



## For Sri Kamakoti Vaani Subscription



### Bank Details:

**Account Name:**
Sri Kamakoti Touryatrika Trust SKV
Bank: ICICI Bank
Account No.: 440705000345
IFSC Code: ICIC0004407
UPI ID – SRIKAMAKOTIVAANI@icici

### Subscription

₹ 480 INR (India)
₹ 5000 INR
(Lifetime, for 10 years)

e-mail id -
srikamakotivaani@gmail.com

Scan me!

Sri Kamakoti Vaani subscription payment gateway.

Donors may please contact:
**Prayaga Srinivas : 800 800 1335**

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

SRI CHANDRAMOULEESWARAYA NAMAHA



SHRI KANCHI KAMAKOTI PEETAM

JAGADGURU SHANKARACHARYA SWAMIGAL

SHRIMATAM SAMSTHANAM

1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

www.kamakoti.org

fb.me/srikamakoti

youtube.com/kanchimath

twitter.com/kanchimatham

instagram.com/kanchimutt

koo @kamakoti

Koo


www.kamakoti.tv

www.kanchimuttseva.org

ESEVA PORTAL

for Online Puja Bookings & Contributions

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA



శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।
సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే ॥